భావితరాలకు స్ఫూర్తిదాయకం వడ్డే ఓబన్న చరిత్ర

కలెక్టర్ డా.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: భారతదేశం లో సిపాయిల తిరుగుబాటుకు ముందు స్వతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి వడ్డే ఓబన్న బ్రిటీష్ వాళ్ళతో వీరోచితంగా పోరాడారని జిల్లా కలెక్టర్ డా బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. విజయనగరం కలెక్టర్ కార్యాలయ మీటింగ్ హాల్ లో శనివారం నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో పాల్గొని వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలంకరణ చేసి నివాళులు అర్పించారు. స్వతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న చరిత్రను, వీరగాథను భావితరాలు స్మరించే సంకల్పంతో రాష్ట్ర పభుత్వం అధికారికంగా జయంతి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి , జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి పెంటోజీ రావు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సెంచూరియన్ లో డ్రోన్ల తయారీ కేంద్రం ఉత్తరాంధ్రకు ఓ మణి కిరీటం

దేశంలో డ్రోన్ల వినియోగానికి పెద్దపీట

డ్రోన్ల యూనిట్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

గౌరవ అతిథిగా రాష్ట్ర మంత్రి కొండపల్లి

విశాలాంధ్ర -విజయనగరం రూరల్: సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో డ్రోన్ల తయారీ యూనిట్ ఏర్పాటు ఉత్తరాంధ్రకు ఓ మణికిరీటం వంటిదని ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కితాబునిచ్చారు. శనివారం ఆయన సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో సూపర్ బీ ఏరోనాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్ల తయారీయూనిట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ డ్రోన్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు వాటిపై అవగాహన కల్పించడంతోపాటు పరిశ్రమలకు, మార్కెట్ అవసరాలను తీర్చడానికి దోహదపడుతుందన్నారు. వ్యవసాయ రంగంలో పురుగుల మందు వాడకాన్ని తగ్గించాలన్నా, వ్యవసాయ సాగు ఖర్చులు తగ్గాలన్నా డ్రోన్ల వినియోగం పెరగాలన్నారు. అందువల్లనే ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోడీ డ్రోన్ల వాడకాన్ని పెంపొందించేందుకు పిఎల్ఐ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో డ్రోన్ల హబ్ ఏర్పాటు చేసేందుకు డ్రోన్ పాలసీని తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో డ్రోన్ల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి వాడకాన్ని పెంపొందించాలన్న ఆలోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నారన్నారు. భవిష్యత్ లో డ్రోన్లకు సంబంధించి ఉత్తరాంధ్రకు సెంచూరి యన్ ప్రధాన కేంద్రంగా మారబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రితో పాటు గౌరవ అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎన్ఆర్ఐ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు తదితరులు సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన జైరోప్లేన్ (తక్కువ ఎత్తులో ఎగిరే విమానం), ఇ-రిక్షాల తయారీ, కుట్టు యంత్రాల యూనిట్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎఆర్విఆర్ ల్యాబ్, 3డి ప్రింటింగ్, ఇతర పరికరాలు, విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు తిలకించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో సాధించిన అభివృద్ధి గురించి విశ్వవిద్యాలయ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎస్.రావు వారికి వివరించారు.

హెల్త్ కేర్ ఆన్ వీల్స్ ప్రారంభం

ఈ సందర్భంగా సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్త్ కేర్ ఆన్ వీల్స్-వాహనాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ కేవలం బయట ఆసుపత్రులలో వివిధ వైద్య పరీక్షలకు రూ.2వేలు వసూలు చేసే పరిస్థితి ఉండగా ఈ వాహనం ద్వారా కేవలం రూ.200 పలు రకాల వైద్య పరీక్షలు చేసుకునే వీలుందన్నారు. వైద్య సేవల కోసం ఈ వాహనం అన్ని పంచాయతీలలో పర్యటించనుందని వివరించారు.

అవగాహనా ఒప్పందం

ముంబయికి చెందిన స్మార్ట్ విలేజి మూమెంట్ సిఇఒ వివేక్ షా సెంచూరియన్‌తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ వర్మ, బెంగుళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కు చెందిన ప్రొఫెసర్ రాధాకాంత్ పాడి, వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎస్.రావు సతీమణి పద్మ, గ్రామ్ తరంగ్ అండ్ సూపర్ బీ ఏరోనాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ శివానంద్, యాజమాన్య ప్రతినిధి ఎస్. రవీంద్ర, పలువురు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాను ప్రకారం శనివారం జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో అధికారికంగా శ్రీ ఒడ్డె ఓబన్న (తొలి స్వాతంత్ర్య సమరయోధుడు) జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమం మన ప్రభుత్వం అధికారకంగా జరపడం చాలా గర్వించదగ్గ విషయం అని తెలిపారు, శ్రీ ఒడ్డె ఓబన్న తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు అని అతను ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి కి ముఖ్య అనుచరుడుగా ఉండి బ్రిటిష్ వారిని ధైర్యంగా ఎదుర్కొని ముందు తరాల స్వాతంత్ర సమరయోధులకు దిక్సూచి గా మారారని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు మన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఇంకా ముందు జరపాలని ఆమె కోరారు. కార్యక్రమంలో విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మరియు జిల్లా అధికారులు, జిల్లా జనసేన నాయకులు, ఎన్డిఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

గోవుల రక్షణ అందరి బాధ్యత..

విశాలాంధ్ర-చీపురుపల్లి : హిందూ సనాతన ధర్మాన్ని రక్షించుటకు గోవులను రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని తెలుగుదేశం పార్టీ జనసేన కూటమి నాయకులు అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని పిల్ల పేట ప్రాంతంలో గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, మాజీ ఆర్ఇసిఎస్ల చైర్మన్ దన్నాన రామచంద్రుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి విసిని గిరి శ్రీనివాసరావు పట్టణ పార్టీ అధ్యక్షులు గవిడి నాగరాజు తదితరులు గోసాల ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ల పిలుపుమేరకు రాష్ట్రంలో గోవుల పరిరక్షణ కొరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమన్నారు. తల్లిని ప్రేమించే ప్రతి ఒక్కరూ గోమాతను పూజించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రభుత్వంతోపాటు గోవులను పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రం మొత్తం మీద 12,500 గోసాలను నిర్మించి గోవులకు రక్షణ కల్పించారు అన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర మొత్తం మీద కనీసం 2500 గోసాలు కూడా నిర్మించలేదని వది వారి అసమర్థ పాలనకు నిదర్శమని ఈ సందర్భంగా దుయ్యబట్టారు. పశువుల సంరక్షణ పథకం లో భాగంగా మినీ గోకులాలను మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత అభివృద్ధిని సాధిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా వెనుకబడిన వర్గాలతో పాటు బీసీ ఎస్సీ దళిత పేద వర్గాలు గోవుల పెంపకం ద్వారా ఆర్థిక పరిపుష్టిని సాధించగలరని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రౌతు నారాయణరావు, బీసీ సెల్ అధ్యక్షులు ముల్లు రమణ, రాంబాబు, మహిళా నాయకురాలు ఆరతి సాహూ, కోట్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

భీమసింగి సుగర్స్ పై మంత్రి కొండపల్లి దృష్టి సారించాలి

లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి

విశాలాంధ్ర - జామి: విజయ నగరం జిల్లాలో సహకార రంగం లో గొప్ప చరిత్ర కలిగిన భీమ సింగి సుగర్ ఫ్యాక్టరీ మూత పడి ఐదు సంవత్సరాలు గడుస్తోందని భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ నీ తిరిగి తెరిపించడానికి గాని మరో పరిశ్రమగా మార్చేందుకు గాని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారించాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు శనివారం జామి లో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం అనవసరంగా ఫ్యాక్టరీ ని మూసేసి రైతులకు, కార్మికులకు అబద్ధాలు చెప్పి ఫ్యాక్టరీ ని సర్వనాశనం చేసిందని భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ కి రాష్ట్రంలోనే గొప్ప చరిత్ర ఉందని, అటువంటి ఫ్యాక్టరీ పరిస్థితి నేడు చూస్తే గుండె తరుక్కుపోతుందని,ఫ్యాక్టరీ ని నమ్ముకున్న ఉద్యోగులు,కార్మికులు చాలా నష్టపోయారని పండగపూట కూడా ఆనందం లేని పరిస్థితి ఏర్పడిందని,మంత్రి కొండపల్లి నియోజకవర్గ పరిధిలోని ఉన్న భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ ని ప్రభుత్వం ఇంధనాల్ పరిశ్రమగా కూడా మార్చి రైతులకు, కార్మికులకు,ఉద్యోగులకు అవకాశం కల్పించే దిశగా అడుగులు వెయ్యాలని భీశెట్టి కోరారు,భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ కి తిరిగి పునర్ వైభవం తీసుకువచ్చేందుకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రత్యేక ప్రణాళికలు తయారు చెయ్యాలని జిల్లాలో ని రైతుల ఆవేదనను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని భీశెట్టి కోరారు.

సజావుగా కానిస్టేబుల్ ఉద్యోగాల నియామక ప్రక్రియ

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాలకు ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు పి.ఎం.టి. పి.ఈ.టి. పరీక్షల ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జనవరి 11న నిర్వహించిన 10వ రోజు పి.ఎం.టి. పి.ఈ.టి. పరీక్షలకు 600 మంది పురుష అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 384 అభ్యర్థులు మాత్రమే పి.ఎం.టి./పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారని, వారిలో 286 మంది అభ్యర్థులు తుది రాత పరీక్షకు అర్హత సాధించారన్నారు. నియామకాల ప్రక్రియ వేకువ జామున 5గంటల నుండే ప్రారంభం కావడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో, పి.ఎం.టి., పి.ఈ.టి. పరీక్షలు సకాలంలో పూర్తయ్యాయన్నారు. పోలీసు నియామకాల ప్రక్రియను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు స్వయంగా పర్యవేక్షించారు. ఇప్పటి వరకు పురుష అభ్యర్థులు 2500మంది శారీరక దారుఢ్య పరీక్షలకు హాజరుకాగా, వారిలో 1794మంది తుది రాత పరీక్షకు అర్హత సాధించారన్నారు. అదే విధంగా మహిళా అభ్యర్థులు 983 హాజరుకాగా, వారిలో 479మంది తుది రాత పరీక్షకు అర్హత సాధించారని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళా , పురుష అభ్యర్థుల శారీరక దారుఢ్య పరీక్షలు ఈ నెల 22 వరకు పోలీసు పరేడ్ గ్రౌండులో కొనసాగుతు న్నాయని తెలియ జేశారు.అభ్యర్థులకు ముందుగా హాల్ టిక్కెట్స్ ను పరిశీలించి, పోలీసు పరేడ్ గ్రౌండులోకి అనుమతించారు. అనంతరం, అభ్యర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, వయస్సు నిర్ధారించే ధృవపత్రాలను పరిశీలించి, అన్ని సర్టిఫికేట్స్ సక్రమంగా ఉన్న అభ్యర్థులకు మాత్రమే బయోమెట్రిక్ తీసుకొని, పి.ఎం.టి. పరీక్షలకు అనుమతించామన్నారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగిన డిజిటల్ ఇక్విప్మెంట్స్ వినియోగించి, అభ్యర్థుల ఎత్తు, ఛాతీ కొలతలను నిర్ధారించి, అర్హత సాధించిన అభ్యర్థులకు పి.ఈ.టి. పరీక్షలను అనుమతించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ నియామక ప్రక్రియలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిఎస్పీలు ఎం.వీరకుమార్, యూనివర్స్, ఎస్.బాపూజీ, టి.ఎస్.శ్రీనివాసరావు, కే.థామస్ రెడ్డి, ఎఓ పి.శ్రీనివాసరావు, పలువురు సిఐలు, రిజర్వు ఇన్స్ పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పిఈటీలు మరియు ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొని, ఎంపిక ప్రక్రియ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించారు.

ఎమ్మెల్సీ విక్రాంత్,డాక్టర్ రాజేష్ లు పలు పరామర్శలు

విశాలాంధ్ర-రాజాం : రాజాం పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గ్రంధి మల్లికార్జునరావు సోదరుడు గ్రంధి చిన్నబాబు భార్య సరస్వతమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, రాజాం నియోజకవర్గం ఇంచార్జ్ డా.తలే రాజేష్. ప్రముఖ వ్యాపారవేత్త కొత్తా వెంకట రాజు మాతృమూర్తి కొత్తా సూర్యకాంతం ఇటీవలే మృతి చెందారని తెలుసుకుని వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరితో పాటు వంగర జడ్పిటిసి ప్రతినిధి కరణం సుదర్శన్ రావు, కాలేపు శేఖర్, పొట్టా సత్యనారాయణ గుప్త, పాలవలస గోపి, కెంబూరు నారాయణరావు, డా . బి.నరేంద్ర ఉన్నారు.

ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్, రవాణా చార్జీలు చెల్లించాలి

విశాలాంధ్ర-బొబ్బిలి : ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా 2021-22లో ధాన్యాన్ని రైసు మిల్లులకు తరలించిన రైతులకు లోడింగ్, ఆన్ లోడింగ్, రవాణా చార్జీలను రైతులకు చెల్లించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.గోపాలం డిమాండ్ చేశారు. వ్యవసాయ సహకార సొసైటీ ఆవరణలో శనివారం ఆయన మాట్లాడుతూ ధాన్యం రైతులకు లోడింగ్, ఆన్ లోడింగ్, రవాణా ఛార్జీలను చెల్లిస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు సొంత ఖర్చులతో ధాన్యాన్ని తరలించారన్నారు. ధాన్యం లోడింగ్, ఆన్ లోడింగ్, రవాణా ఛార్జీలు చెల్లించకపోవడంతో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తే నిధులను ప్రభుత్వం సొసైటీలకు జమ చేసినప్పటికీ రైతులకు ఇవ్వడం లేదన్నారు. తక్షణమే సొసైటీ అధికారులు స్పందించి రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మురళీ పాల్గొన్నారు.

సిబిఎం స్కూల్ తక్షణమే రెన్యువల్స్ చేసి పేద బాలికలకు న్యాయం చేయాలి

సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో సుమారు 110 సంవత్సరములు చరిత్ర కలిగినటువంటి సిబిఎం బాలికల ఉన్నత పాఠశాల గుర్తింపు రెన్యువల్ చేయడానికి విద్యాశాఖ జిల్లా కలెక్టర్ అంబేద్కర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న డిమాండ్ చేశారు. హైకోర్టులో కేసు పెండింగ్ ఉండగా ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రవీణ్ అధికారులను ప్రశ్నించారు. అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి పేద మధ్య తరగతి బాలికలకు న్యాయం చేయాలని తప్పుడు రిజిస్ట్రేషన్ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట విలేకరులతో మాట్లాడారు. 2023లో సుమారు 9నెలలు క్రితం విజయనగరం జిల్లా చీపురుపల్లి లో సడి చప్పుడు లేకుండా డాక్యుమెంట్ నెంబర్ 5671/2023లో సిబిఎం స్కూల్ స్థలము తప్పుడు రిజిస్ట్రేషన్ చేయటం జరిగిందని టైటిల్ డీడ్ ప్రకారం 20సెంట్లు స్థలం 1558.9 చదరపు గజాలలోకి సిబిఎం స్కూల్ విస్తీర్ణం లో ఉందని. స్కూలు అక్రమంగా అమ్మిన.రత్న కుమార్ పైన, కొనుగోలు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత తూముల భాస్కరరావులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి. స్కూల్ గుర్తింపు రెన్యువల్ చేసి పేద విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించాలని ఆవేదన వ్యక్తం చేశాడు. స్కూలు స్థలం అక్రమ రిజిస్ట్రేషన్ పైన, స్కూలు రెన్యువల్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు పోరాటాల నిర్వహించిన

విద్యాశాఖ , రెవెన్యూ శాఖ , జిల్లా సభ రిజిస్టర్ అధికారులు తప్పుడు రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ బొబ్బిలి కార్యదర్శి వి శ్రవణ్ కుమార్. సిపిఐ పట్టణ నాయకులు వై బాబ్జి పాల్గొన్నారు.

భీమసింగి, ఎఆర్‌పేటలలో గోకులాల షెడ్‌లు ప్రారంభం

విశాలాంధ్ర -జామి: మండలంలోని గజపతి నగరం నియోజక వర్గం పరిదిలో ఉన్న భీమసింగి, అన్నంరాజుపేట గ్రామాలలో నూతనంగా నిర్మించిన గోకులాల షెడ్లను శనివారం ఎంపిడివో నీలం అప్పలనాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. ఉపాధి హామీ నిధులతో ప్రభుత్వం మంజూరు చేసిన ఈనిర్మాణాలను నిభందనల మేరకు నిర్మించేలా అధికారు లు పర్యవేక్షణ చేసారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమాలను మండల టీడీపీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు, ప్రధానకార్యదర్శి దనియాల పైడిరాజు, పార్లమెంటరీ పార్టీ నేత కొత్తలి సూర్యారావు సీనియర్ నేతలు ఎన్నింటి అప్పలరాజు, ముకుంద శ్రీను, నబ్బువరపు సత్యనారాయణ తదితరులు పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఎపివో కిరణ్మయి, కార్యదర్శులు ఎం. జగదీష్, భీమసింగి ఎంపిటిసి దనియాల హైమావతి, తెలుగుయువత నాయకుడు దనియాల చరణ్‌తోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడి పందాలు నిరోధించేందుకు మండల స్థాయి బృందాలు ఏర్పాటు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందాలు జరగకుండా చూసేందుకు మండల స్థాయి సంయుక్త తనిఖీ బృందాలు ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ డా బి ఆర్ అంబేద్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. తహశీల్దార్, ఎస్.ఐ., ఇద్దరు కానిస్టేబుళ్లు, జంతు సంక్షేమ కమిటీ సభ్యులతో కూడిన ఈ బృందాలు ఆయా మండలంలో కోడి పందాలు జరగకుండా నిరోధించేందుకు చర్యలు చేపట్ట వలసి ఉంటుంది. ఆయా మండలంలో ప్రజలకు ఈ బృందాలు కోడి పందాలు జరగకుండా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కోడి పందాలు జరిగే అవకాశాలు వున్న మైదానాలను గుర్తించి వాటిలో పందాలు జరగకుండా నిరోధించాలని ఆదేశించారు. కోడి పందాలు జరగకుండా చూసే చర్యల్లో భాగంగా పందాలు నిర్వహించేందుకు సిద్ధం చేసిన సామాగ్రిని, పరికరాలను సీజ్ చేసే అధికారం కూడా ఈ సంయుక్త తనిఖీ బృందాలకు కల్పించారు.

వ్యాధిగ్రస్తులకు అండగా సీ.ఎం. సహాయనిధి

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్నటువంటి వ్యాధిగ్రస్తులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందని ఎస్.కోట. ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని ఆమె అన్నారు . మేము మింది సృజన, ఏలూరు రాంబాబు, పెదిరెడ్ల పద్మావతి, మంచిన అప్పలకొండ అను బాధితులకు రూ. ఆరు లక్షల 60 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జనసేన నియోజకవర్గ ఇన్చార్జి వబ్బిన సత్యనారాయణ గారితో కలిసి పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైశాలలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్యం నిమిత్తం వివిధ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారి చెల్లించిన ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయనిధి కోటమీ ప్రభుత్వం అందిస్తుంది అన్నారు ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలని ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నా రని ఆయన సేవలో రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నయుడు కి, ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మాజీ జడ్పిటిసి సభ్యులు కరెక్టుగా ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొట్లాడా రమణమూర్తి, జుత్తాడా రామసత్యం, మాజీ ఎంపీటీసీ సభ్యులు కాని శెట్టి ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కే రాముడు, శ్రీరామమూర్తి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల చెవుల్లో పువ్వులు పెట్టారా చంద్రబాబూ...!

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వాలంటీర్లు అందరినీ కొనసాగిస్తామని ఉగాది రోజు మాట ఇచ్చిన చంద్రబాబు ఇప్పటి వరకూ నిలబెట్టుకోలేదంటే వాలంటీర్లు చెవుల్లో పువ్వులు పెట్టారా అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ప్రశ్నించారు. శనివారం నగరంలో ఎ.పి గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) అధర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి స్థానిక గంట స్థంభం మీదుగా ఎన్. టీ. ఆర్ విగ్రహం వరకు చెవుల్లో పువ్వులు పెట్టుకుని వినూత్నంగా నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బుగత అశోక్ మీడియాలో మాట్లాడుతూ మీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్లు అందరినీ కొనసాగిస్తామని 10 వేలు గౌరవవేతనం పెంచి ఇస్తామని చెప్పిన మీరే ఇంతవరకు వాలంటీర్లుకి న్యాయం చేయలేక పోయారు అంటే వాళ్ళ చెవుల్లో పువ్వులు పెట్టారా అని అడుగుతున్నాం. 8 నెలలుగా వేతనాలు కూడా చెల్లించకుండా వాళ్ళని పండగతో పస్తులు పెడుతున్నారంటే మీకు అసలు మనవత్వమనేది లేదా అని మండిపడ్డారు. దయచేసి వాళ్ళ జీవితాలతో చెలగాటం అడొద్దన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా 2019 నుండి వాలంటీర్లుగా విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వాలంటీర్లుగా రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరవేయడంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా ఎంతో కష్టపడి పనులు చేసారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో మాకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో ఎన్నికల సమయంలో గత ప్రభుత్వ రాజకీయ నాయకులు ఒత్తిడి చేసినా మేము రాజీనామాలు చేయలే దన్నారు. వీళ్ళు ఎవ్వరి రికమండిషన్లుతో ఉద్యోగాల్లో చేరలేదని విద్యార్హతలు బట్టి ఇంటర్వ్యూల్లో సెలక్ట్ అయ్యి ఉద్యోగాలు సాధించుకున్నామని తెలిపారు. దయచేసి వాలంటీర్లు పై రాజకీయాలు పులమొద్దు అని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంఅధికారం చేపట్టి 7 నెలలు పూర్తి కావస్తున్నది కానీ ఇంత వరకు వాలంటీర్లుకి ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. 2024 జూన్ నెల నుండి మాకు గౌరవ వేతనం కూడా చెల్లించలేదన్నారు. రాష్ట్ర వ్యాపితముగా వివిధ ఉన్నత చదువులు చదువుకొని ప్రభుత్వానికి ప్రజలకు సేవలు చేయాలనే ఉద్దేశ్యంతో వాలంటీర్ ఉద్యోగాల్లో చేరిన అందరి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తారని ఇచ్చిన మాట నిలబెట్టుకొని న్యాయం చేస్తారని ఆశిస్తున్నాము అని తెలిపారు. వాలంటీర్లు సమస్యలను ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారు దృష్టికి తీసుకుని వెళ్ళి న్యాయం చేయమని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్ రంగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పొడుగు రామకృష్ణ, ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూర వాసు విజయనగరం పరిధిలోని వాలంటీర్లు పాల్గొన్నారు.

గరిబంటాలో గుర్తుతెలియని మృతదేహం

విశాలాంధ్ర-చీపురుపల్లి : మండలం లోని పేరిపి చిన్న నడిపల్లి మధ్యలో గల గని బంటాలో గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. శనివారం ఉదయం 11 గంటల సమయంలో పేరు పి చిన్ననాటిపల్లి గ్రామాలకు చెందిన రైతులు ఆ దిశగా వెళుతూ వెనుబంటాలో శవాన్ని గుర్తించినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు నీలం రంగు బనియన్, తెలుపు రంగు లుంగి ధరించినట్లు వయసు-35 నుండి 40 ఉంటుందని స్థానికులు అంచనా...ఈ మేరకు చీపురువల్లి పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు.. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదరరావు సంఘటన స్థలాన్ని చేరుకుని గరిబంటలో ఉన్న మృతదేహాన్ని బయటకు తీయించి శవ పంచనామా కు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎల్ దామోదర్ రావు తెలిపారు.

ఎమ్మెల్యే బేబినాయన చే బొబ్బిలి నియోజకవర్గ విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-బొబ్బిలి : స్థానిక రాజా ప్యాలెస్ లో శనివారం కూటమి ఎమ్మెల్యే ఆర్విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) చేతుల మీదుగా విశాలాంధ్ర జాతీయ దినపత్రిక బొబ్బిలి నియోజకవర్గం క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర నియోజకవర్గ ఇన్చార్జ్ రేఖ తౌడు, తెర్లాం రిపోర్టర్ సింహాచలం, బాడింగి రిపోర్టర్ లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

సహకార భారతి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -దత్తిరాజేరు: సహకార భారతి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం సహకార సంఘాల జెండాను ఆవిష్కరించిన సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర సహకార భారతి కో ఆర్డినేటర్లు మమ్ముల తిరుపతి రావు,అమరా సర్వదేవుల్లు, శ్రీకాకుళం, విజయనగరం కన్వీనర్లు రౌతు సాంబ మూర్తి,మార్పిన అప్పలనాయుడు మరియు సహకార భారతి విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న యువకులు అరెస్టు

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం రైల్వే గేట్ దరి గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను శనివారం గజపతినగరం పోలీసులు ఎస్పీ గారి ఆదేశాల మేరకు పట్టుకున్నారు. బొండపల్లి కి చెందిన కొన్నేటి నవీన్ పట్టుకున్నారు 700 గ్రాములు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు అందులో ఇద్దరు మైనర్లు ఉండడంతో వారికి ఎవర్నెస్ కల్పించారు ఈ సమావేశంలో బొబ్బిలి డిఎస్పి పి శ్రీనివాసరావు గజపతినగరం సీఐ రమణ. ఎస్సై లక్ష్మణరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ..

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్నకు ఘన నివాళులు

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్వాతంత్ర్య సమర యోధుడు, రేనాటి ప్రాంతానికి చెందిన దివంగత వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో దివంగత వడ్డే ఓబన్న చిత్ర పటానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఇతర పోలీసు అధికారులు పూలమాలలు వేసి, పుష్పాలు సమరించి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - రేనాటి ప్రాంతం, సంచార వడ్డెర కులానికి చెందిన వడ్డె ఓబన్న బ్రిటీషు ఈస్ట్ ఇండియా కంపెనీపై తిరుగుబాటు చేసిన స్వాతంత్ర్య సమర యోధుడన్నారు. రేనాటి ప్రాంతానికి చెందిన పాలేగాళ్ళకు, ఈస్టిండియా కంపెనీ ఇచ్చే భత్యం విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపి సాయుధ పోరాటాలుగా మారాయన్నారు. ఈ సాయుధ పోరాటంలో పాల్గొన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికు వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షుడిగా వ్యవహరించి, వడ్డెర్లు, బోయలు, చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని సమర్ధవంతంగా ముందుకు నడిపించి, ఈస్టిండియాకు చెందిన బ్రిటీషు సైన్యాన్ని ఉరుకులు పెట్టించడంలో ముఖ్యపాత్రపోషించారన్నారు. అటువంటి స్వాతంత్ర్య సమరయోధుని జయంతిని నేడు మనం జరుపుకోవడం, అతని త్యాగాలు, భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా అందించాల్సిన బాధ్యత మందరిపై ఉందని, మెరుగైన సమాజ నిర్మాణానికి కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, డిసి ఆర్బీ సిఐ ఎస్.శంకరరావు, రిజర్వు ఇన్స్పెక్టరు ఎన్. గోపాల నాయుడు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, వడ్డే ఓయన్న చిత్ర పటానికి పుష్పాలు సమర్పించి, మనంగా నివాళులు అర్పించారు.

కామ్రేడ్ నూతలపాటి పరమేశ్వర రావు తృతీయ వర్ధంతి

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : ఏపీటీఎఫ్ విద్యా సదస్సు స్థానిక జడ్పీ మినిస్టియల్ హాల్లో ఉపాధ్యాయ ఉద్యమ రథసారథి కామ్రేడ్ నూతలపాటి పరమేశ్వర రావు తృతీయ వర్ధంతి సందర్భంగా విద్యా సదస్సు జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు షేక్ బుఖారిబాబు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశం లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ , ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.సరస్వతి కామ్రేడ్ పరమేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యలపై అనేక పర్యాయాలు మండలి లో మాట్లాడటం జరిగిందన్నారు. కామ్రేడ్ పరమేశ్వర రావు ఉపాధ్యాయులకు ఏపీటీఎఫ్ సంఘానికి చేసే సేవలు కొనియాడారు.రానున్న కాలంలో సిపిఎస్ రద్దుకు, ఇంగ్లీష్ మీడియం తో సమాంతరంగా తెలుగు మీడియం పునరుద్ధరణకు పోరాటం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు.ఆర్థిక పరమైన బకాయిలు చాలా కాలం నుండి అపరిష్కృతంగా వున్నాయని ఆ సమస్యలు సాధన కొరకు మరోసారి ఎమ్మెల్సీగా నాకు అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి సరస్వతి మాట్లాడుతూ నేడు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు చేయవలసినటువంటి అవసరం ఉందని తెలియజేశారు. పరమేశ్వర రావు కృషి వలన సాధించిన సౌలభ్యాలు నేటి తరం ఉపాధ్యాయులు కోల్పోతున్న ఉపాధ్యాయులు ఉద్యమ లోకి రావాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలతేరు శ్రీనివాస్,జిల్లా సీనియర్ నాయకులు పిల్లా తిరుపతి రావు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణ ఏపీటీఎఫ్ గౌరవ అధ్యక్షులు జోగినాయుడు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

పాత బగ్గామ్ లో గోకులం షెడ్ ప్రారంభం

విశాలాంధ్ర గజపతినగరం : మండలంలోని పాత బగ్గాంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రెండు లక్షల 30 వేల రూపాయలతో రాయితీపై రైతులు నిర్మించుకున్న గోకులం షెడ్ ను శనివారం గ్రామ సర్పంచ్ లంక పద్మావతి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రావడంతో రైతులకు మంచి రోజులు వచ్చాయని అలాగే మరెన్నో పథకాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ ఇంచార్జ్ సన్యాసిరావు మాజీ సర్పంచ్ లంక చిన్ననాయుడు మాజీ ఎంపీటీసీ బంగారు నాయుడు. ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సిహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల బజార్ లు ప్రారంభించిన మంత్రి కొండపల్లి

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం గ్రామంలో బజార్లో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన మార్కెట్ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని రైతుబజార్ల ద్వారా దళారీ వ్యవస్థ దళారీ వ్యవస్థ దోపిడీని అరికట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా రైతుబజాలను ప్రోత్సహిస్తామని కూరగాయల రైతులకు గిట్టుబాటు ధర అందేలా నాణ్యమైన కూరగాయలు ప్రజలకు అందించేలా చర్యలు మరింత ముందుకు తీసుకుపోవాలని అలాగే నాబార్డు సంస్థ గ్రామాల్లో గ్రామీణ మార్కెట్ను 15 లక్షలతో ప్రారంభించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక టిడిపి నాయకులు మక్కువ శ్రీధర్ . గోపాల్ రాజు. గంట్యాడ శ్రీదేవి. జనసేన పార్టీ మండల అధ్యక్షులు మునకాల జగన్. త్రివేది. డి ఈ ప్రసాద్. పంచాయతీ ఈవో జనార్దన్ రావు. డి ఆర్ డి ఎ వి డి కళ్యాణ్ చక్రవర్తి. డిసిసిబి సీఈవో ఉమామహేశ్వరరావు. నాబార్డ్ జీఎం మరియు నాగార్జున స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు రామకృష్ణ రాజు. ఎమ్మెస్సార్ మూర్తి. గజపతినగరం గ్రామ సర్పంచ్ నరవ కొండమ్మ మరియు అధికారులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట ,కోడిపందాలు, గొర్రెపోతుల పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

డీఎస్పీ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-బొబ్బిలి: భోగి సంక్రాంతి కనుమ పండుగలు ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని చట్ట విరుద్ధంగా గ్రామాల్లో పేకాట, కోడి పందాలు గొర్రు పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని డి.ఎస్.పి శ్రీనివాసరావు ప్రజలకు అవగాహన కల్పించారు. మండలం ఏ వెలుగువలస గ్రామంలో డీఎస్పీ శ్రీనివాసరావు. జిల్లా కలెక్టర్ అంబేద్కర్, జిల్లా పోలీసు అధికారి వకుల్ జిందాల్ ఆదేశాల ప్రకారం భోగి సంక్రాంతి, కనుమ పండుగలో పేకాట, కోడిపందాలు, గొర్రె పందాలు జోలికి వెళ్లొద్దని ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులు బంధువులతో ఆనందంగా గడుపుకోవాలని చట్ట విరుద్ధంగా ఎవరైనా నిర్వహిస్తే అటువంటి వ్యక్తులపైన చట్టరీత్య చర్యలు తప్పవని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ ఎం శ్రీను, పట్టణ సీఐ కె సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దేవరాపల్లిలో మండల దళిత ఐక్యవేదిక సమావేశం

విశాలాంధ్ర-దేవరాపల్లి: దేవరాపల్లి మండల కేంద్రంలోని దేవరాపల్లిలో ఆదివారం దళిత సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల నాయకులు కాటపల్లి అప్పారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక అంబేద్కర్ కాలనీలోని సన్యాసమ్మ ఆలయం ఆవరణలో మధ్యాహ్నం రెండు గంటలకు ఈ సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల దళిత సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని మండల నాయకులు కాటపల్లి అప్పారావు కోరారు.

ఈవినింగ్ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర -విజయనగరం ఫోర్ట్: ఉడా కాలనీ పేజ్-3 పార్క్ ఈవినింగ్ వాకర్స్ క్లబ్ నూతన కమిటీని శనివారం ఎంపిక చేశారు. నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులచే డిస్ట్రిక్ట్ గవర్నర్-102 కె.మురళీధర్ క్లబ్బు అభివృద్ధికి నిబద్ధతతో,పారదర్శకంగా కృషి చేస్తామని ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం గవర్నర్-102 మురళీధర్ మాట్లాడుతూ నడకతో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. నడక,యోగా వంటి వ్యాయామాలు ప్రతిరోజు క్రమం తప్పకుండా చేస్తే మానసిక శారీరక ఉల్లాసం సమృద్ధిగా లభిస్తుందని పేర్కొన్నారు. ఈవినింగ్ వాకర్స్ క్లబ్ స్థాపితమైన తక్కువ సమయంలో అభివృద్ధి చెందడం అభినందనీయమని అన్నారు.ఈ క్లబ్ ను అభివృద్ధి చేసేందుకు నూతన కమిటీ సభ్యులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా క్లబ్ లు ఆధ్వర్యంలో సభలు, సమావేశాలను నిర్వహించేటప్పుడు పుస్తకాలను బహుమతిగా అందజేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈ క్లబ్ నూతన అధ్యక్షుడిగా జామి అప్పలసూరి, కార్యదర్శిగా టీ.చిన్నారావు, కోశాధికారిగా కె.ఆదినారాయణ, సభ్యులుగా త్యాడ చిరంజీవి రావు,పి.జాన్ విక్టర్, నారాయణరావు ఎంపిక చేసి వారిచే ప్రమాణ స్వీకారం చేయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవినింగ్ వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు కే.ఎర్నాయుడు,గౌరవ అధ్యక్షుడు సింగు మహంతి గౌరీ ప్రసాద్, 102-క్లబ్ ఏరియా కోఆర్డినేటర్లు వి. సుబ్బరాజు, ఎస్ఎస్ఎస్విస్వి ఆర్ఎం రాజు, డాక్టర్ ఏఎస్ ప్రకాష్, ఎలెక్టెడ్ గవర్నర్ ఏ.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర -బొబ్బిలి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు అందజేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రభుత్వాన్ని ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే బేబీ నాయన పిలుపునిచ్చారు. అందులో భాగంగానే మండలం, కోమటిపల్లి గ్రామానికి చెందిన బోనెల జయలక్ష్మి అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) దృష్టికి రావడంతో, సీఎం సహాయనిధి నుంచి రూ80 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసి, శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ చెక్కు ను ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న ఎమ్మెల్యే కోండ్రు

కోటి సభ్యత్వాలే లక్ష్యం

విశాలాంధ్ర-రాజాం: మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శనివారం తెలుగుదేశం పార్టీ శాశ్వతసభ్యత్వం తీసుకున్నారు. ఈసందర్భంగా పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధిలో ముందుకు వెళుతుందన్నారు.కార్యకర్తలు సంక్షేమం కోసం తెదేపా కట్టుబడిఉందన్నారు. వందరూపాయల సభ్యత్వంతో ఐదులక్షల ప్రమాదభీమా దేశంలో ఎక్కడా లేదన్నారు.వారి కుటుంబ సభ్యుల కోసం విద్యా ,వైద్యం,ఉపాధి కోసం తెదేపా సాయం అందిస్తాదన్నారు.ఇప్పటికీ రాజాం నియోజకవర్గం లో 40 వేల తెదేపా సభ్యత్వాలు నమోదు అయినట్లు తెలిపారు.సభ్యత్వాల నమోదులో కార్యకర్తలు, నాయకులు ఇంకా ఎక్కువ సంఖ్యలో చొరవ చూపాలన్నారు.జనవరి 12 లోపు ఈ సభ్యత్వాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.నేటికీ రాష్ట్ర వ్యాప్తంగా 95 లక్షలు దాటి టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని అన్నారు.చరిత్రలో లేని విధంగా సభ్యత్వాలు నమోదవుతున్నాయన్నారు.

శ్రీ వేద జూనియర్ కళాశాలలో వైభవంగా సంక్రాంతి వేడుకలు..

విశాలాంధ్ర-గరివిడి : స్థానిక శ్రీ వేద జూనియర్ కళాశాలలో సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు విద్యార్థిని విద్యార్థులు రంగు రంగుల దుస్తుల అలంకరణతో శ్రీ వేద జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండగ వాతావరణాన్ని నెలకొల్పారు. విద్యార్థినిలు రంగులతో ఆకర్షణీయమైన ముగ్గులను వేసి తమకున్నా ప్రతిభను చాటుకున్నారు ప్రిన్సిపల్ సి హెచ్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో భోగి మంటను వెలిగించి సంక్రాంతి పాటలను పాడటం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు విద్యార్థిని విద్యార్థులు చదువులో మరియు క్రీడల్లో మంచి ఉన్నత స్థాయికి వెదకగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ప్రతి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులను గురువులను గౌరవించుకుంటూ తమ విద్యా జీవితాన్ని మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆయన అన్నారు.ఈ సంక్రాంతి కార్యక్రమంలో పాల్గొని ఆర్ ఢిల్లీ శ్వరరావు ప్రతారమేష్. ఎం. సూర్య బాలాజీ .సంతోష్ క్రాంతి. వసంత లక్ష్మి .మిథుష్ రోయ్. శ్రీ వేద కళాశాల విద్యార్థిని విద్యార్థులకు కళాశాల సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుకున్నారు.

25 మంది నిరుపేదలకు 12 రకాల నిత్యావసర వస్తువులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్లో, మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్, మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ సంయుక్తంగా, పట్టణంలో నిరుపేదలకు ప్రతి సంవత్సరం లాగే సంక్రాంతి పండగ సందర్భంగా, పండగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో, 25 మంది నిరుపేదలకు 12 రకాల నిత్యావసర వస్తువులు, దుప్పటి,మదర్ తెరిసా సేవా సంఘం-అధ్యక్షులు, మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ ప్రిన్సిపల్ త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం, సభ్యులు నూతన్, తనీష్, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

భోగి పండగ సందర్భగా పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం" రద్దు

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : భోగి పండగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 13న శెలవుగా ప్రకటించినందున జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించాల్సిన 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం' ను రద్దు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. కావున, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, ఫిర్యాదులు చేసేందుకు వ్యయ ప్రయాసలుపడి జిల్లా పోలీసు కార్యాలయంకు జనవరి 13న ప్రజల్వెరూ రావద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

సర్పంచ్ కోరగంజి సాయిరాం ఆధ్వర్యంలో వీధి దీపాలు

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో అరసబలగ గ్రామ పంచాయతీ లో సర్పంచ్ కోరగంజి సాయిరాం ఆధ్వర్యం లో గ్రామం లో వీధి దీపాలు వెయ్యించడం జరిగింది.గ్రామం లో సంక్రాంతి పండుగకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తాం అని తెలియజేసారు. మరియు అదేవిధంగా అరసబలగ గ్రామ పంచాయతీ లో సర్పంచ్ కొరగంజి సాయిరాం చేతుల మీదగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గో శాలల నిర్మాణ పథకం లో భాగంగా అరసబవలగ లో నూతనంగా నిర్మించిన గో శాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పంచాయితీ సెక్రటరీ మరియు ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బహుజన టీచర్స్ అసోసియేషన్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర -రాజాం: విజయనగరం కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సీఈఓ, డీఈవోలను కలిసి ఉపాధ్యాయుల సమస్యలను వివరించడంతోపాటు బహుజన టీచర్స్ అసోసియేషన్ సంఘ డైరీ, క్యాలెండర్ ను కూడా వారి చేత ఆవిష్కరింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాంద్రంకి శ్రీనివాసరావు (ప్రధాన కార్యదర్శి), గుడివాడ సూర్యనారాయణ (అధ్యక్షులు), పేకేటి రామారావు(రాష్ట్ర కమిటీ సభ్యులు) పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర -డెంకాద: డెంకాడ మండలం, గుణుపూర్ పేట గ్రామంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు సందర్భంగా అత్యవసర రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ రక్తదాన శిబిరమునకు విశేష స్పందన లభించింది రక్త నిల్వలు కొరత కారణంగా మరియు తల సేమియా పిల్లలు ,గర్భిణీ స్త్రీల కొరకు ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్. ఇల్తమాష్ తెలిపారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గ కో కన్వీనర్ నెయ్యిగాపుల. రఘు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరు 18 సంవత్సరాల నుండి అందరూ కూడా రక్తదానం చేయొచ్చు అన్నారు ఈ రక్తదాన శిబిరంలో సుమారు 36 మంది యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చే రక్త దానం చేశారన్నారు. సేకరించిన రక్త నిల్వలు విజయ బ్లడ్ బ్యాంక్ రక్తనిధికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్. ఇల్తమాష్, కార్యవర్గ సభ్యులు అనకాపల్లి అశోక్, సాయికుమార్, రాయల్ క్యాబ్స్ శరత్, రఘు, రాము, పి.రఘు, విజయ్, వినయ్, సాయి, విజయ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ పుణ్యమంతుల శివ,తదితరులు పాల్గొన్నారు.

హిందూ క్రైస్తవులు చర్చి నిర్మాణంలో సంయమనం పాటించాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం యాదవ వీధిలో బాల యేసు చర్చి నిర్మాణం లో క్రైస్తవుల హిందువులు సంయమనం పాటించి పోలీస్ శాఖ సిబ్బందికి సహకరించాలని డి.ఎస్.పి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం యాదవ వీధిలో డీఎస్పీ శ్రీనివాసరావు తహశీల్దార్ ఎం శ్రీను, పట్టణ సీఐ కె సతీష్ కుమార్ లు సమీక్ష సమావేశం నిర్వహించారు.

సిసి రోడ్డు పనులు పరిశీలించిన ఎంపిడిఓ

విశాలాంధ్ర-రాజాం: రాజాం మండలంలోని ఒమ్మి గ్రామంలో ఉపాధి పథకం నిధులతో జరుగు తున్న పల్లెపండుగ సిసి రోడ్డు నిర్మాణం పనులను, పలు అభివృద్ధి పనులు ఎంపిడిఓ వావిలాపల్లి శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. మిగిలిన పనులను కూడా ఆయన తనిఖీ చేసారు.